

కోరుట్ల కార్గిల్ చౌక్ వద్ద కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, చిత్రంలో విద్యాసాగర్‌రావు

సేవకుడిలా పనిచేస్తా

- ప్రజల నమ్మకాన్ని నిలబెడతా
- ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్
- ఎన్నికల ధ్రువీకరణ పత్రం స్వీకరణ

మెట్‌పల్లి, డిసెంబర్3: 'నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించిన కోరుట్ల నియోజకవర్గం ప్రజలకు సేవకుడిలా పనిచేస్తా. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతా, ప్రజా సంక్షేమం, నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తానని' ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. భారీ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గం ప్రజలకు, తన గెలుపు కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజా తీర్పును శిరసావహిస్తాం

- పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి (నమస్తేతెలంగాణ)/ పెద్దపల్లి, డిసెంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజా తీర్పును శిరసావహిస్తున్నామని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ గెలుపు కోసం నిరంతరం పని చేసిన ప్రతి కార్యకర్తకు, ప్రేమతో ఓటేసి ఆశీర్వదించిన 63 వేలమంది ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సాధారణ కార్యకర్తగా బీఆర్ఎస్‌లో చేరిన తనకు పార్టీ అవకాశం ఇచ్చిందని, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇవ్వడం ఈ జన్మలో మర్చిపోలేనన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ కార్యకర్తగా, నాయకుడిగా, ఎమ్మెల్యేగా తనను ఆదరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రెండుసార్లు తనకు ఎమ్మెల్యేగా, పార్టీకి అధికారం ఇచ్చిన పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా పదేండ్లపాటు తనకు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో సహకరించిన ప్రజలకు, ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పని చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మెన్‌లు, మార్కెట్‌మిటీ చైర్మెన్‌లు, వైస్ చైర్మెన్‌లు, డైరెక్టర్లు, వైస్ ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, మండల రైతు కో-ఆర్డినేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు , డైరెక్టర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, రైతుబంధు సమితి గ్రామ కో-ఆర్డినేటర్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాబోయే రోజుల్లో ప్రజా సేవలోనే ఉంటా..

- ఓటేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు
- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు

వేములవాడ, డిసెంబర్3: ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిన ప్రజల మధ్యనే ఉంటూ.. వారికి సేవ చేస్తానని బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన వేములవాడలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఈ ఎన్నికలలో ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తానని చెప్పారు. రాబోయే రోజులలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు. ఈ ఎన్నికల్లో తనకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్‌కి ఓటేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు చెప్పారు. వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆది శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

జగిత్యాలలో సంజయ్ విజయోత్సాహం

ఎమ్మెల్సీ రమణ, మాజీ మంత్రి రాజేశం గౌడ్‌లతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

తిలకం దిద్దుతున్న కూతురు హార్ధిక

- బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం

జగిత్యాల, డిసెంబర్ 3: జగిత్యాల ఎమ్మెల్యేగా డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ఘన విజయం సాధించగా, బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని నూకపెల్లి వీఆర్‌కే ఇంజినీరింగ్ కాలేజీలో ఓట్ల లెక్కింపు తర్వాత కేంద్రం బయటకు వచ్చిన సంజయ్‌కు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎన్నికల ఇన్‌చార్జి రాజేశం గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. వీఆర్‌కే కళాశాల నుంచి జగిత్యాలకు వస్తున్న సంజయ్ కుమార్‌కు తారకరామనగర్ వద్ద మహిళలు స్వాగతం పలికి, తిలకం దిద్దారు. అనంతరం ఎమ్మెల్యే కాంపు కార్యాలయం వద్ద సంజయ్ కుమార్ కుమార్ కూతురు హార్ధిక, సతీమణి రాధిక, జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం కాంపు కార్యాలయం ముందు బీఆర్ఎస్ శ్రేణులు స్వీట్లు పంచి, పటాకలు కాల్చారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు ఉన్నారు.

కోరుట్లలో అంబరాన్నంటిన సంబురాలు

- సంజయ్ కల్వకుంట్లకు ఘన స్వాగతం

కోరుట్లలో డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు ఘన స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

కోరుట్ల, నవంబర్ 3: బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల విజయం సాధించగా, కోరుట్లలో సంబురాలు అంబరాన్నంటాయి. అంతకుముందు పట్టణ ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు. కాగా, సంజయ్ స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కొత్త బస్టాండు సమీపంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, కార్గిల్ చౌక్ వద్ద కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో కలిసి సంజయ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సాయిబాబా ఆలయం నుంచి జాతీయ రహదారి మీదుగా కొత్త బస్టాండు, నంది చౌక్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. వాహనంపై నుంచి దారిపొడుగున ప్రజలకు అభివాదం చేస్తూ గెలుపునకు కృషి చేసిన ప్రజలకు సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. పలువురు పట్టణ ప్రముఖులు సంజయ్‌ని కలుసుకొని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, నాయకులు చీటి వెంకట్రావు, దారిశెట్టి రాజేశ్ పాల్గొన్నారు.

ప్రజాసేవకు అంకితమవుతా

బీఆర్ఎస్ కార్యకర్తలతో సంబరాల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్, డిసెంబర్ 3: తనను గెలిపించిన హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల సేవకు అంకితమవుతానని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రకటించారు. నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టడం ఆనందంగా ఉన్నదన్నారు. హుజూరాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి పాడి కౌశిక్ విజయం సాధించిన సందర్భంగా హుజూరాబాద్‌లో పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. కౌశిక్‌రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తాను విజయం సాధించినప్పటికీ పార్టీ అధికారంలోకి రాకపోవడం బాధగా ఉన్నదన్నారు. నా విజయంలో పాలు పంచుకున్న పార్టీ శ్రేణులకు, అభిమానులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. నా వెనుకనే ఉండి నిత్యం ప్రచారంలో పాలు పంచుకున్న నా సతీమణి శాలినిరెడ్డి కృషి మరువ లేనిది. నా కుమార్తె శ్రీనికను మెచ్చుకోలేకుండా ఉండలేనని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- ప్రజా తీర్పును శిరసావహిస్తా
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

పెద్దపల్లి, నవంబర్ 3(నమస్తే తెలంగాణ): శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పనిచేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు, ఓట్లేసి ఆశీర్వదించిన మంథని నియోకవర్గంలోని 71వేల మంది ఓటర్లకు మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలోని పది మండలాల్లో పార్టీ కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం పనిచేసిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, వైస్ ఎంపీపీలు, పార్టీ మండలాధ్యక్షులు, మండల రైతు కో-ఆర్డినేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు బంధు సమితి గ్రామ కో-ఆర్డినేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఫలితాలు నిరాశ పరిచాయని పేర్కొన్నారు ప్రజా తీర్పును శిరసావహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.